క్లుప్తంగా

విద్యార్థులకు ఉపాధి కల్పనపై సమీక్ష



అధ్యాపకులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ శ్రీలత

శ్రీకాళహస్తి: పట్టణంలోని నోడల్ రీసోర్స్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ఎస్‌వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో 8 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత మాట్లాడుతూ ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగమేళా నిర్వహణ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలన్నారు. అలాగే ఈఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ విధానంలో విద్యార్థులకు తగిన శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మురళి రచించిన 'మానవ వనరుల అభివృద్ధి–ఒక పరిశీలన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ నరసింహ వర్మ, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బోరు మోటార్ వైర్లు, స్టార్టర్ల చోరీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కనమనంబేడు, గాజులపెళ్లూరుల్లోని పొలాల్లో వ్యవసాయ బోరు మోటార్ల వైర్లు, స్టార్టర్లను దొంగలు చోరీ చేశారు. గురువారం ఇది వెలుగులోకి వచ్చింది. చోరీల మూలాన పంటలకు నీరు పెట్టే పరిస్థితిలేదని రైతులు లబోదిబోమంటున్నారు. చోరీలతో సుమారు రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లిందని, ఆరు నెలలుగా చోరీలు జరుగుతున్నాయని, పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి చోరీలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

14 నుంచి వేదాంత దేశికర్ సాలకట్ల ఉత్సవాలు

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి ఆలయ అనుబంధ వేదాంత దేశికర్ ఆలయంలో ఈ నెల 14 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల ఉత్సవం నిర్వహించనున్నారు. వెంకటేశ్వరస్వామి ఘంటా స్వరూపుడు వేదాంత దేశికర్ జయంతిని పురస్కరించుకుని ఈ ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఉత్సవాల చివరి రోజైన ఈ నెల 23వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి వారిని వేదాంత దేశికర్ ఆలయానికి వేంచేపు చేస్తారు. అక్కడ శాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం నుంచి అప్పా పడిని ఊరేగింపుగా తెచ్చి వేదాంత దేశికర్‌కు సమర్పిస్తారు. శ్రీవారు జన్మించిన భాద్రపద మాసం శ్రవణ నక్షత్రంలోనే వేదాంత దేశికర్ సుమారు 750 ఏళ్ల క్రితం కాంచీపురంలోని తూప్పుల్ అగ్రహారంలో జన్మించారు. ఈయన స్వామివారిని కీర్తిస్తూ దయా శతకం అనే స్తోత్రం రచించారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, సినీ డైరెక్టర్ లోకేష్ కనకరాజు దర్శించుకున్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ సతీమణి తిరుమల శ్రీవారికి తులసీ లాలు సమర్పించారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ, ప్రసాదాలతో సత్కరించారు.

గుడిమల్లంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొన్న రోగులు



రోగులను పరీక్షిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం

- సీఎం జగనన్న పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నాం
- ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ, రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. గురువారం మండలంలోని గుడిమల్లంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన 250 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమంతో సీఎం జగనన్న పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. పేదలపాలిట వరప్రదాయిని అయిన ఆరోగ్యశ్రీని టీడీపీ సర్కారు నిర్వీర్యం చేస్తే, జగనన్న సీఎం పదవి చేపట్టాక ఆరోగ్యశ్రీ బకాయిలను



సమావేశంలో మాట్లాడుతున్న పవిత్రారెడ్డి

చెల్లించి మళ్లీ ఆ పథకానికి పురుడు పోశారని తెలిపారు. జగనన్న సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. అనంతరం ఆయన స్వయంగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, డాక్టర్లు నాగరాజు, శిల్ప, వైస్ ఎంపీపీ జమ్మళ్ల శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నరసింహ యాదవ్, సర్పంచ్ సుబ్రమణ్యం, నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

శ్రీకాళహస్తి: పట్టణంలోని భాస్కరపేట సచివాలయ పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి హాజరయ్యారు. ముందుగా వైద్యులతో కలిసి ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగనన్న ఆకాంక్ష అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్‌బాబు, ఆలయ పాలకమండలి సభ్యురాలు సుమతి, నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, పులి రామచంద్ర, జయరామయ్య, సుధ, జగదీశ్వరయ్య, యుగంధర్, రుషేంద్రమణి, తేజు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముచ్చివోలు సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పవిత్రారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ యుగంధర్‌రెడ్డి, సర్పంచులు విజయలక్ష్మి, శేఖర్, వైస్ సర్పంచ్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో..

రేణిగుంట: మండలంలోని గురవరాజుపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. అనంతరం మాతాశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగనన్న పోషణ పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరపల్లి షైనాజ్‌బీ, రహీం, శంకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరత్నమ్మ పాల్గొన్నారు.



రేణిగుంట :గురవరాజుపల్లిలో..



గర్భిణులకు సీమంతం చేస్తున్న పవిత్రారెడ్డి

నేడు మెగా జాబ్‌మేళా

సత్యవేడు: స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం మెగా జాబ్‌మేళా శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తెలిపారు. 15 బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేస్తారని, దీనిని నియోజకవర్గంలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 8, 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటీఐ డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన వారు ఉద్యోగాల నిమిత్తం మేళాకు హాజరు కావచ్చని నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు.

ఆర్‌బీకేలలో ఎరువులు



పీవీకండ్రిగ ఆర్‌బీకేలో యూరియాను దించుతున్న కూలీలు

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి భారతి తెలిపారు. మండలంలోని ఆర్‌బీకేలకు ఎరువులు వచ్చాయన్నారు. వరి, వేరుశనగ, మినుము, పంటలను సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా ఈ– క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఆధార్, పొలం పాసు బుక్, బ్యాంకు పాసుబుక్ జెరాక్స్, ఫోన్ నంబర్లను అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అందజేసి, ఈ–క్రాప్ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఏర్పేడు: మండలంలోని మర్రిమంద గ్రామంలో ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరచిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి గురువారం రాత్రి తెలిపారు. మండలంలోని మర్రిమందకు చెందిన మురగయ్యను అదే గ్రామానికి చెందిన కుమార స్వామి, కృష్ణవేణి గురువారం దాడిచేసి గాయపరచినట్లు వివరించారు. మురగయ్య భార్య సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్..

మండలంలోని వికృతమాల వద్ద గురువారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు వికృతమాల సమీపంలోని స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

ఉపాధి పనుల పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రాంతాల్లో కూలీలకు నీరు, నీడ వసతి కల్పించడంతోపాటు ప్రథమ చికిత్స బాక్స్ ఉండేలా చూడాలని ఎంపీడీఓ నరసింహారావు ఆదేశించారు. గురువారం బుచ్చినాయుడుకండ్రిగలో ఆయన ఉపాధి హామీ పనులను, కూలీల హాజరు పరిశీలించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. రోజుకు ఐదు వేల మంది పనిచేయాలని, కూలీల టార్గెట్ ప్రకారం తగ్గకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పండ్లతోటలు పెంపకంపై రైతులకు అవగాహన కల్పించి, వారి నుంచి నెలాఖరులోపు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



బీఎన్‌కండ్రిగలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరసింహారావు

టెంపో ఢీ : ఇద్దరికి గాయాలు



గాయపడ్డ కార్తిక్, రమణి



పిచ్చాటూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు గాయపడిన సంఘటన గురువారం రామగిరి వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం ..దాసుకుప్పంకు చెందిన విద్యార్థులు రమణి, కార్తిక్ ఉదయం 10 గంటలకు ద్విచక్రవాహనంపై పుత్తూరులోని కళాశాలకు వెళ్తుండగా మార్గమధ్యంలో రామగిరి వద్ద ఎదురుగా వస్తున్న టెంపో వాహనం ఢీకొంది. గాయపడిన విద్యార్థులను 108లో నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నృత్య పోటీలో పులికుండ్రం స్కూల్ జిల్లా ఫస్ట్



నృత్య పోటీల ఫైనల్స్‌లో ప్రదర్శన చేస్తున్న పులికుండ్రం విద్యార్థులు

పిచ్చాటూరు: కార్వేటినగరంలో జరిగిన జిల్లా స్థాయి జోనల్స్ జానపద నృత్య పోటీల్లో మండలంలోని పులికుండ్రం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. ఐదేళ్లుగా జిల్లా స్థాయి జానపద నృత్య పోటీల్లో వరుసగా పులికుండ్రం మొదటి స్థానంలో నిలవడం విశేషం. జిల్లా విజేతగా నిలిచిన పులికుండ్రం నృత్య బృందాన్ని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈఓ హేమమాలిని తెలిపారు. నృత్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను, డ్యాన్స్ మాస్టర్ గంగాధరంను ఎంఈఓ, హెచ్‌ఎం ఈశ్వర్‌కుమార్, టీచర్లు అభినందించారు.



మొదటి బహుమతి అందుకుంటున్న పులికుండ్రం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

జగనన్న సురక్ష..ఆరోగ్యానికి రక్ష

సత్యవేడు: పేదల ఆరోగ్యానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష'తో భరోసా ఇస్తున్నట్టు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మదనంబేడు సచివాలయ పరిధిలో ప్రాథమిక పాఠశాల వద్ద ' జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు ప్రవళ్లిక(ప్రసూతి వైద్యశాల తిరుపతి), డి.ప్రవళ్లిక(జనరల్ సర్జన్ రుయా వైద్యశాల తిరుపతి), పీహెచ్‌సీ డాక్టర్లు బి.మురళీకృష్ణ, అనిత కలసి 454 మంది రోగులను పరీక్షించారు. 44 మందికి కళ్లద్దాలు అందజేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కే. రవితో కలసి మండల కన్వీనర్ పరిశీలించారు. వైస్ ఎంపీపీ సరోజిని, సర్పంచ్ ఎస్. శివరంజని, ఎంఈఓ–2 ఉష, పంచాయతీ కార్యదర్శి మాధవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఏ.చెంచులక్ష్మి, , ఏఎన్‌ఎం శ్రీదేవి, దాసుకుప్పం, పాండూరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్.అనంతాపురంలో 467మందికి వైద్య పరీక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆర్.అనంతాపురం గ్రామ సచివాలయంలో వైఎస్ఆర్ క్లినిక్ వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో వైద్యులు మానస, ఐశ్వర్య, రాజేష్ 467 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరు మధుమేహం, బీపీతో బాధపడుతున్నట్టు గుర్తించారు. బాలింతలు, గర్భవతులు, దీర్ఘకాలిక వ్యాధులు, తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్ఠు బాధితులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. వృద్ధులకు కంటి వైద్యులు కిషోర్ వైద్య పరీక్షలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ కన్వీనర్ అరణి విద్యానాథ రెడ్డి, ఎంపీడీఓ నరసింహారావు, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సర్పంచులు వెంకటేష్, ప్రకాష్‌నాయుడు, జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి శివకుమార్, వైద్య సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

ఎస్ఎస్‌బీ పేటలో 341 మందికి..

పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్‌బీ పేటలో గురువారం నిర్వహించిన చివరి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 341 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ హమీద్, డాక్టర్ పవిత్ర, జనరల్ సర్జన్ దినేష్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన రోగులను పరీక్షించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ మనోహర్, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, తహసీల్దార్ మధుసూదన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రిప్ సూదన్‌రావు, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి గజేంద్ర, మండల యూత్ అధ్యక్షుడు అయ్యప్ప, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ పాల పద్మనాభం, నాయకులు ఏసు, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

కడివేడులో 456మందికి..

నాగలాపురం: మండలంలోని కడివేడు గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారి విజయ కుమార్, రాజేష్, వైద్యసిబ్బందితో కలిసి 456 మందికి వైద్యపరీక్షలు చేశారు. శిబిరంలో తిరుపతి రుయా ఆసుపత్రి ప్రత్యేక వైద్యనిపుణులు వైద్య సేవలు అందించారు. అలాగే కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ సింధు ప్రారంభించి మాట్లాడారు. సర్పంచులు శేఖర్, మదన్‌మోహన్‌రెడ్డి, పళని, జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి, ఎంపీడీఓ పీకేఎం బాబు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అపరంజిరాజు, నాగలాపురం రైతు సంఘ అధ్యక్షుడు చిన్నదొరై, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, నాయకులు కులశేఖర్ రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో 508 మందికి..

వరదయ్యపాళెం: మండలంలోని ఇందిరానగర్ సచివాలయానికి సంబంధించి ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్యులు ఉదయ్‌కుమార్, వినీష, మీనాక్షి, లావణ్య, ద్వైత మొత్తం 508 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే కొంతమందికి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు. తొలుత శిబిరాన్ని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. గ్రామీణస్థాయి నుంచే మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సర్పంచులు వీరభద్రం, దుడ్డు వేణు తదితరులు పాల్గొన్నారు.





బుచ్చినాయుడుకండ్రిగ: ఆర్ అనంతాపురంలో..., వరదయ్యపాళెం : మందులను అందజేస్తున్న వైద్య సిబ్బంది







సత్యవేడు : కళ్లద్దాలు అందజేస్తున్న సర్పంచ్ శివరంజని, పిచ్చాటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, వరదయ్యపాళెం : రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం



కోవూరుపాడులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ అధికారులు

వరదయ్యపాళెం: ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం పొందవచ్చని రీజినల్ టెక్నికల్ కో–ఆర్డినేటర్ రవిచంద్రప్రసాద్ అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై గురువారం మండలంలోని తొండంబట్టు, యానాదివెట్టు గ్రామ పంచాయతీల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ..ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ భూమిలో ఎక్కువ కూరగాయలు సాగు చేసి ఎక్కువ దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు ఈ విధానంలో సాధ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాతమ్మ, ప్రకృతి సేద్యం సిబ్బంది ప్రభాకర్, బాబు, కళావతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటవిడుపు





ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న నిర్వాహకులు, గేమ్స్ ఆడుతున్న చిన్నపిల్లలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని నారదపుష్కరణి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైప్–3లో చిన్నారులకు ఆటవిడుపుగా ఉండేందుకు దసరా, దీపావళికి వీడియోగేమ్‌లను ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ప్రసాద్ నాయుడు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దసరా, దీపావళి నేపథ్యంలో చిన్నారులకు ఏర్పాటు చేసిన ఈ వీడియోగేమ్‌లు, ఆటవస్తువులు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. అంతేగాకుండా దసరా, దీపావళి సందర్భంగా హైప్స్‌బీలో పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన వారిని ఎంతో ఆకట్టుకుంటోందని యజమాని పెరుమాల్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ప్రసాద్‌నాయుడు, హరిప్రసాద్, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.